క్లుప్తంగా

మెరిట్ స్కాలర్‌షిప్‌నకు 'ఆదర్శ' విద్యార్థిని ఎంపిక

నిడమనూరు : జాతీయ ప్రతిభా ఉపకార వేతనానికి (ఎన్‌ఎంఎంఎస్) నిడమనూరు ఆదర్శ పాఠశాల విద్యార్థిని ముశం అశ్విత ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రంజిత శుక్రవారం తెలిపారు. ముశం అశ్వితకు 9వ తరగతి నుంచి ఇంటర్ సెకండ్ ఈయర్ వరకు ప్రతి ఏటా రూ.12వేల స్కాలర్ షిప్ అందనుంది. ఈ సందర్భంగా అశ్వితను ప్రిన్సిపాల్ రంజిత, అధ్యాపకులు అభినందించారు.

రాష్ట్ర ప్లీనరీని విజయవంతం చేయాలి

మిర్యాలగూడ అర్బన్ : జూన్ 4, 5, 6 తేదీల్లో నర్సంపేట పట్టణంలో నిర్వహించబోయే ఎంసీపీఐయూ రాష్ట్ర ప్లీనరీని విజయవంతంత చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని యాద్గార్‌పల్లి లో నిర్వహించిన పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్లీనరీకి జిల్లా నుంచి కార్యకర్తలు భారీగా బయలుదేరి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి వస్కుల గోపి, నాయకులు పోతుగంటి కాశి, వీరయ్య, జ్యోతి, వస్కుల చంద్రకళ, మారయ్య, లాలునాయక్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

కొండమల్లేపల్లి : మండలంలోని కేశ్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని జోగ్యతండాలో రూ.5లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం బీఆర్‌ఎస్‌మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌చొరవతో ఎస్‌డీఎఫ్ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనలోనే తండాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలు, జేత్యనాయక్, వస్రాంనాయక్, లాలునాయక్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

నాగార్జునసాగర్ : వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని విజయపురి టౌన్ ఎస్ఐ సురేశ్ తెలిపారు. శుక్రవారం తెలంగాణ –ఆంధ్రా రాష్ట్రాల సరిహద్దులోని వంతెన వద్ద పోలీసులతో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నంబర్ ప్లేట్, వాహనాల ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు నడపరాదని తెలిపారు. వీటితో ప్రమాదాలు జరిగినప్పుడు వాహనాలను గుర్తించలేకపోతున్నామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా లైసెన్స్ లేకుండ ద్విచక్ర వాహనాలు, కార్లు, మోపెడ్లు పిల్లలు నడిపతే తల్లిదండ్రుల మీద, వాహనదారులపై కేసు నమోదు చేస్తామని తెలిపారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

హాలియా : అనుముల మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మోటమర్రి ప్రభుదాసు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి ఆదేశాలతో ఆ బాధిత కుటుంబానికి పార్టీ గ్రామ శాఖ నుంచి సేకరించిన రూ.33వేలను శుక్రవారం ఆర్థిక సాయంగా అందజేశారు. అనంతరం ప్రభుదాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు అలుగుల బ్రహ్మారెడ్డి, బూడిద విజయ్, ఉడుతూరు రామాంజిరెడ్డి, కోట నాగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, గార్లపాటి గోవర్ధన్, నర్సింగ్ సైదులు, బూరుగు ముత్యాలు, మధ్యల మల్లయ్య, కృష్ణమాచారి, పల్లె శ్రీను, పోలేపాక నరేష్, తరి నాగరాజు, శేఖర్, నరేందర్ ఉన్నారు.

బతుకమ్మలతో వీఓఏల నిరసన

పెద్దవూర : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీఓఏలు శుక్రవారం బతుకమ్మ ఆడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుముల దుర్గయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలు చేసిందని, ఎన్నికలు అయిపోగానే హామీలను పక్కకు పెట్టి చిరుద్యోగులతో చెలగాటామడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి లక్ష్మీ, కోశాధికారి పాతనబోయిన పద్మ, గౌరవ అధ్యక్షుడు బిక్షం, నాయకులు పాల్తీ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి

- వ్యవసాయ సహాయ సంచాలకులు నాగమణి



మిర్యాలగూడ అర్బన్ : మాట్లాడుతున్న వ్యవసాయ సహాయ సంచాలకులు నాగమణి



దేవరకొండ : ఫర్టిలైజర్ దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న సీఐ శంకర్

మిర్యాలగూడ అర్బన్ : నకిలీ విత్తనాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడీఏ) శాఖ అధికారి పోరెడ్డి నాగమణి అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారులు, విస్తరణ అధికారులతో స్థానిక కార్యాలయం వద్ద గల రైతు వేదికలో సమావేశం నిర్వహించారు. వానాకాలం పంటల సన్నద్ధతపై అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని, రైతు బంధు, ఇంటర్వెటన్సన్, పంటల నమోదు వంటి వాటిని నిర్వహించాలని సూచించారు. అనంతరం పలు విత్తన ఫర్టిలైజర్ డీలర్ షాపులను సందర్శించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ సత్యనారయణ ఎస్ఐ నర్సింహులు, మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి సైఫీగ్రాఫ్, వేములపల్లి మండల వ్యవసాయ అధికారి రుశేంద్రమణి, దామరచర్ల మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ చక్రవర్తి, మాడుగులపల్లి మండల వ్యవసాయ అధికారి సైదానాయక్ తో పాటు విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

దేవరకొండ : నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని దేవరకొండ సీఐ శంకర్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆయన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాల్లో రికార్డులు, స్టాక్ వివరాలు, ఇన్‌వాయిస్‌లను క్షుణ్ణంగా పరిశీలించి మాట్లాడారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. నకిలీ విత్తనాలు విక్రయించినా, మోసం చేసే విధంగా వ్యవహరించినా చట్టరీత్య చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట ఏఓ రవికుమార్ పాల్గొన్నారు.

ఆదర్శ నేత సుందరయ్యకు నివాళి



దేవరకొండ : సుందరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



మాడుగులపల్లిలో..

దేవరకొండ : కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని శుక్రవారం సీపీఎం దేవరకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి నల్లా వెంకటయ్య మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి, కోసం, వెట్టిచాకిరి విముక్తి పోరాటానికి ఆయన నాయకత్వం వహించారని కొనియాడారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజిలి లింగయ్య, నల్లా శ్రీను, బుడిగ వెంకటేశ్, జ్యోతి, యాదమ్మ, విజయ, భాస్కర్ తదితరులున్నారు.

చింతపల్లి : మండల పరిధిలోని కుర్రంపల్లి గ్రామంలో శుక్రవారం సీపీఎం నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఉడుగుంట్ల రాములు, నాయకులు యాదయ్య, సర్దార్, బ్రహ్మం పాల్గొన్నారు.

మాడుగులపల్లి : కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో సీపీఎం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు శ్రీకర్, మల్లారెడ్డి, కన్నయ్య, నాగయ్య, సైదిరెడ్డి, వెంకన్న, చెన్నయ్య, రవి పాల్గొన్నారు.

నిడమనూరు : ఆదర్శ నేత పుచ్చపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా నిడమనూరు మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాల వేసి శుక్రవారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను, సీనియర్ నాయకుడు కత్తి లింగారెడ్డి, ఆకారపు నరేష్, చంద్రశేఖర్, కుంచం శేఖర్, చరణ్‌రాజ్, శివ, కేశవులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు

కొండమల్లేపల్లి : రాష్ట్రంలో యువతను ప్రోత్సహించేందుకు గాను రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు యువజన కాంగ్రెస్ నాయకులు రమావత్ సేవానాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 16 నుంచి 35 సంవత్సరాల వయసున్న యువతీ యువకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చాని తెలిపారు. సెల్ నెం.7661899899కు మిస్డ్ కాల్ ఇచ్చి తమ వివరాలు నమోదు చేసుకోవాలని, 1061ను రెఫర్ కోడ్‌గా రాయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో మొదటి బహుమతి వచ్చిన మహిళకు ఎలక్ట్రానిక్ స్కూటీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 40 ప్రోత్సాహక బహుమతులు ఉంటాయన్నారు. జూన్ 1వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని, జూన్2వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆన్‌లైన్‌లో 60 ప్రశ్నలకు సంబంధించి క్విజ్ పోటీల్లో పాల్గొనాలని కోరారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలంలోని లావూడితండాలో ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు శ్రీశ్రీశ్రీ లింగబసవేశ్వరస్వామి, ఆంజనేయస్వామివార్ల విగ్రహా, శిఖర, నూతన ఏకశిల ధ్వజ ప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 20న జలాధివాహనం, 21న ఉదయం 10 గంటలకు ప్రతిష్ఠాపన విగ్రహాలకు పంచామృతాభిషేకం, మధ్యాహ్నం ఒంటి గంటకు విగ్రహాల ఊరేగింపు, 22న గో పూజతో నిర్వహించనున్నట్లు తెలిపారు.

సీపీఆర్‌పై అవగాహన ఉండాలి



మిర్యాలగూడ : ఉద్యోగులకు సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

మిర్యాలగూడ : ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ప్రతి ఒక్కరికి సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారులు వినయ్, ప్రియాంకలు అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సిబ్బందికి సీపీఆర్ చేసే విధానంపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రజలు గుండెపోటుకు గురవుతున్నారన్నారు. గుండెపోటుకు గురైన వ్యక్తి సమీపంలో ఉన్నట్లయితే సీపీఆర్‌ను చేస్తే వారి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఏఓ రాధా, బాలాజీ, హాజీ, జమాల్ ఉన్నారు.

కొండమల్లేపల్లి : అత్యవసర ప్రాణాపాయ సమయంలో కాపాడేందుకు ఉపయోగపడే సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కొండమల్లేపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి ఉషారాణి పేర్కొన్నారు. శుక్రవారం సీపీఆర్(కార్డియో పల్మనరీ రిసక్సిటేషన్)పై కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌లో అవగాహన కల్పించారు. ఇటీవల వయస్సుతో సంబంధం లేకుండా గుండెపోటుతో మృతి చెందుతున్న ఘటనల నేపథ్యంలో సీపీఆర్ ఆవశ్యకతపై తెలిపారు. సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ప్రాణాలను కాపాడేందుకు అవకాశం ఉంటుందని సూచించారు. ఈ సందర్భంగా సీపీఆర్ విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వీరబాబు, సిబ్బంది హవిల్‌కుమార్, నరేశ్, పోలీసు సిబ్బంది విజయ్‌భాస్కర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నిర్మూలనకే 'కంటి వెలుగు'

మాడుగులపల్లి: అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని సర్పంచ్ పోరెడ్డి కోటిరెడ్డి అన్నారు. మండలంలోని పోరెడ్డిగూడెంలో మండల కో–ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలీతో కలిసి శుక్రవారం ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విక్రమ్, పోరెడ్డి దుర్గారెడ్డి, వెంకటరెడ్డి, ఇంద్రారెడ్డి, నరేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, వైద్యాధికారి సంధ్య, సిబ్బంది నాగరాణి, సోనియా సర్వత్, ఫయాజ్, రాణి, సులోచన పాల్గొన్నారు.

డిండి : తెలంగాణలో ప్రజల అంధత్వ నివారణకే రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని సర్పంచ్ ఇందిరా భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శాంతిగుడెంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి శైలి, గ్రామకార్యదర్శి ఆంజనేయులు, ఏఎన్‌ఎంలు, ఆశలు పాల్గొన్నారు.



డిండి : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ ఇందిరా

ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడిగా వెంకన్న



నియామకపత్రం అందజేస్తున్న జానారెడ్డి

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన కుంచం వెంకన్న ఐఎన్‌టీయూసీ త్రిపురారం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీంగా నియమితులయ్యారు. శుక్రవారం ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య నియాక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సీఎల్పీ కుందూరు జానారెడ్డి వెంకన్నకు నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్న గౌడ్, కాంగ్రెస్ మండల నాయకులు, కార్మిక సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

మృతుల కుటుంబాలకు అండగా ప్రభుత్వం



దేవి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : ఈనెల 17న ఏపీలోని పల్నాడు జిల్లా పొందుగల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే భాస్కర్ రావు హామీ ఇచ్చారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మాలోతు దేవి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం రాత్రి మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు ఏపీ పోలీసుల సహకారంతో మిర్యాలగూడలోనే పోస్టుమార్టం నిర్వహించి అనంతరం మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. అనంతరం ఎమ్మెల్యే మృతురాలి స్వగ్రామం దామరచర్ల మండలం నర్సాపురానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రాష్ట్ర ట్రికార్ చైర్మన్ ఇస్లావత్ రామచందర్‌నాయక్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ ఏంఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, ఎంపీపీలు ధీరావత్ నందినిరవితేజ, బాలాజీనాయక్, జెడ్పీటీసీ ఆంగోతు లలితహాతిరాంనాయక్, సర్పంచ్ భూక్యా వేణుగోపాల్, నాయకుల మంగా బాలశంకర్, సోము సైదిరెడ్డి, మాలోతు కిషన్‌నాయక్, సేవానాయక్, శివ, కాశయ్య, రమేష్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ



పారిశుద్ధ్య పనులు చేపడుతున్న సిబ్బంది

హాలియా : మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 19 నుంచి 27 వరకు వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపడుతున్నట్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మున్సిపల్ కమిషనర్ కందిమళ్ల వీరారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలో నిర్వహించిన పారిశుద్ధ్య వారోత్సవ కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా మున్సిపాలిటీలోని రహదారులను శుభ్రం చేయడం, గుంతలు పూడ్చడం, పిచ్చి మొక్కల తొలగింపు, మురుగు కాల్వ శుభ్రం వంటి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. లోతట్టు ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడటంతో పాటు వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఫాగింగ్, నీటి గుంటలలో ఆయిల్ బాల్స్ వేయడం వంటి పనులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ ఉమర్ అలీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, ఏడీఎంసీ వసంత్ కుమార్, ఈ ఈ కోఆర్డినేటర్ పృథ్వీ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



శ్రీకాంత్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే భగత్

పెద్దవూర : మండలంలోని పోతునూరు గ్రామ ఎంపీటీసీ వెంకటేశ్వర్‌రావు నాయనమ్మ లక్ష్మీదేవమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. శుక్రవారం ఎమ్మెల్యే నోముల భగత్ పోతునూరు గ్రామానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జటావత్ రవినాయక్, ఆర్‌ఎస్‌ఎస్ మండల అధ్యక్షుడు గజ్జెల లింగారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మమ్మవెంకటయ్య, పొదిళ్ల శ్రీను, లక్ష్మీజనార్ధన్‌రావు, పెండ్యాల వెంకటేశ్వర్‌రావు, కిషన్‌రావు, రామారావు, సురేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ కుటుంబానికి..

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని తెట్టకుంట గ్రామపంచాయతీ సర్పంచ్ గుండెబోయిన లింగయ్య కుమారుడు గుండెబోయిన శ్రీకాంత్ గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించాడు. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే నోముల భగత్ శుక్రవారం లింగయ్య నివాసానికి వెళ్లి శ్రీకాంత్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు గుండెబోయిన మహేష్, గుండాల బొర్రయ్య, కుందారపు సైదులు, పాండు, కోటేష్, వంగా లక్ష్మణ్, లింగంపల్లి శ్రీను, రతన్ తదితరులు ఉన్నారు.

శిలాఫలకాలపై పేర్లు పెట్టలేదని సమావేశం బహిష్కరణ



మున్సిపల్ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న కౌన్సిలర్లు

నాగార్జునసాగర్ : సీసీ రోడ్ల ప్రారంభ శిలాఫలకాలపై తమ పేర్లు పెట్టలేదని శుక్రవారం నిర్వహించిన మున్సిపల్ సమావేశాన్ని అధికార పార్టీ కౌన్సిలర్లు బహిష్కరించారు. అనంతరం కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. హిల్‌కాలనీలో 1 నుంచి 6 వార్డులుండగా కేవలం 4,5 వార్డుల కౌన్సిలర్ల పేర్లు మాత్రమే శిలాఫలకంపై పెట్టారని తాము దళితులమైనందునే తమ పేర్లు పెట్టలేదని మూడో వారుడ కౌన్సిలర్ నాగశిరీష, ఆరో వార్డు కౌన్సిలర్ ఆదాస్ నాగరాణి ఆరోపించారు. తమ పేర్లు నమోదు చేసేంత వరకు సమావేశానికి హాజరుకామని పేర్కొన్నారు. ఈనిరసనలో 1, 6వార్డుల కౌన్సిలర్లతో పాటు మంగ్తా నాయక్, రమేశ్‌జీ, రామకృష్ణ నాయకులు విక్రం, మోహన్‌నాయక్‌లు పాల్గొన్నారు. ఈ విషయంపై మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మందా రఘువీర్ (బిన్ని) మాట్లాడుతూ రెండో వార్డులో శిలాఫలకం వేసినందునా ఒకటో వార్డు, మూడో వార్డు కౌన్సిలర్ల పేర్లు శిలఫలకంపై చెక్కలేదని తెలిపారు. అయినా సమావేశంలో శిలాఫలకాలపై పేర్లు నమోదు చేసేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ చెప్పినా వినకుండా సమావేశాన్ని బహిష్కరించి, రాజకీయం చేయడం మంచిది కాదన్నారు.

మజ్జిగ పంపిణీ

మిర్యాలగూడ అర్బన్ : జనమైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు. పెరిగిన ఎండల తీవ్రత దృష్ట్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మసీదులు, చర్చిలు, గుడిలో మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండీ మునీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

వైద్య సిబ్బంది సేవలు అభినందనీయం



కంటి వెలుగు బృందాన్ని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ టౌన్ : డాక్టర్ నితిన్ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని 10 వార్డుల్లో విజయవంతంగా పూర్తి చేసేందుకు వైద్యసిబ్బంది చేసిన సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ చైర్మన్ చాంబర్స్‌లో కంటి వెలుగు బృందాన్ని ప్రత్యేకంగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని వైద్య బృందం 10 వార్డుల్లో సమర్ధవంతంగా చేపట్టిందన్నారు. మిగిలిన వార్డుల్లో కూడా వైద్య సిబ్బంది కంటి వెలుగు కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు సహకారంతో వార్డుల్లో చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

హాస్టళ్లను ప్రారంభించాలని ధర్నా



ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ : జిల్లా వ్యాప్తంగా మూసి వేసిన హాస్టళ్లను వెంటనే పునః ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం పట్టణ కార్యదర్శి జగన్‌నాయక్ మాట్లాడుతూ ఎంజీ యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయడంతో ఈహాస్టళ్లను మూసి వేశారని, దీంతో విద్యార్థులు చదువుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈనెల 30 నుంచి సెమిస్టర్ పరీక్షలు ఉన్నందున అధికారులు గుర్తించి తక్షణమే హాస్టళ్లను పునః ప్రారంభించాలన్నారు. లేనట్లయితే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వీరన్న నాయక్ , పవన్‌నాయక్, విద్యార్థులు ముని, సంతోష్, ఉపేందర్, కోటేష్, స్వామి, శివ, తులసీ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచుకోవాలి

హాలియా : ప్రతి ఒక్కరూ ఇంటి ఖాళీ స్థలాల్లో ఔషధ, కూరగాయల మొక్కలను పెంచుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ రమాదేవీ అన్నారు. హాలియా సెక్టార్ పరిధిలోని హాలియా–1 అంగన్‌వాడీ కేంద్రంలో మేరీ లైఫ్ షెడ్యూల్‌లో భాగంగా శుక్రవారం ఇంధనం, పవర్, నీటి పొదుపుపై తల్లులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కూరగాయలు కడిగిన నీటిని వృథా చేయకుండా ఖాళీ ప్రదేశాల్లో పెంచుకున్న మొక్కలను పోసుకోవాలని సూచించారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నిడమనూరులో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు



హాలియాలో..



చింతపల్లిలో..

హాలియా : గ్రామ రెవెన్యూ సహాయకుల(వీఆర్‌ఏ)ను రెగ్యులరైజ్ పే స్కేల్ వర్తించేలా చర్యలు తీసుకోవడంతో పాటు వీఆర్‌ఏలను రెగ్యులరైజ్ చేసేందుకు కేబినెట్‌లో నిర్ణయం తీసుకొని ఆమోదించినందుకు అనుముల మండల వీఆర్‌ఏలు సీఎం కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భం గా మండల వీఆర్‌ఏల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షుడు బూరుగు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, ప్రవీణ్ ఉన్నారు.

అడవిదేవులపల్లి : వీఆర్‌ఏలకు పే స్కేలు అమలు చేస్తూ రాష్ట్ర కేబినెట్‌లో సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో వీఆర్‌ఏల సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు సైదులు, సయ్యద్ పాషా, రామాంజీ, నరేష్, సావిత్రి ఉన్నారు.

నిడమనూరు : సీఎం కేసీఆర్ చిత్ర పటానికి మండల కేంద్రంలో శుక్రవారం వీఆర్‌ఏలు పాలాభిషేకం చేశారు. వీఆర్‌ఏలను క్రమబద్ధీకరిస్తామని కేబినెట్‌లో నిర్ణయం తీసుకోవడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు చిలుముల రాజు, సోమయ్య, మట్టయ్య, నయేం పాల్గొన్నారు.

త్రిపురారం : గ్రామ రెవెన్యూ సహాయకులు(వీఆర్‌ఏ)లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ పేస్కేల్ అమలు చేయాలని కేబినెట్‌లో నిర్ణయించడంపై మండల వీఆర్‌ఏల సంఘం ఆధ్వర్యంలో ర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, సలీం, మట్టయ్య పాల్గొన్నారు.

పెద్దవూర : వీఆర్‌ఏలను క్రమబద్ధీకరణ చేసి పేస్కేల్ వర్తింపజేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో శుక్రవారం పెద్దవూర మండల కేంద్రంలో వీఆర్‌ఏల సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షుడు ఈదయ్య, నాయకులు పెద్దులు, అనిత, కాంతయ్య, కవిత, రవి తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : వీఆర్‌ఏలను రెగ్యులరైజ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడంపై శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఎం కేపీఆర్ చిత్రపటానికి వీఆర్‌ఏలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు శివ, ప్రవీణ్, కృష్ణ పాల్గొన్నారు.

డిండి : వీర్‌ఏలను రెగ్యూలర్ చేస్తూ పే స్కేల్ చెల్లించాలని రాష్ట్ర కేబినేట్ సమావేశలంలో ప్రకటించడంపై శుక్రవారం మండల కేంద్రంలో మండల వీఆర్‌ఏలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో పోలం శ్రీను, నూనె జనార్దన్, ప్రసాద్, చంద్రశేఖర్, కవిత ఉన్నారు.